❖•❖•❖ 48 ❖•❖•❖

# ఒక్క వ్యక్తిగత మనవి

*"అటుతరువాత సమస్తమును అప్పటికి సమాప్తమైనదని, యేసు ఎరిగి, లేఖనము నెరవేరునట్లు, 'నేను దప్పిగొనుచున్నాననెను' చిరకతో నిండియున్న యొక పాత్ర అక్కడ పెట్టియుండెను గనుక వారు ఒక స్పంజీ చిరకతో నింపి, హిస్సోపు పుడకకు తగిలించి ఆయన నోటికి అందిచ్చిరి" (యోహాను 19:28, 29).*

*"ఒకడు పరుగెత్తిపోయి, యొక స్పంజీ చిరకాలో ముంచి, రెల్లున తగిలించి, ఆయనకు త్రాగనిచ్చెను ..." (మార్కు 15:36).*

సిలువ మీద ఆయన మరణము జాప్యమగుచు అంతమగుచుండినప్పుడు, "నేను దప్పిగొనుచున్నాను" అని యేసు కేకవేసెనని యోహాను వ్రాయుచున్నాడు. గ్రీకు సర్వనామము

క్రియాపదము యొక్క ముగింపులో యివ్వబడినందుచేత, మన ప్రభువు తన ప్రకటనను చేయుటకు ఒక్క మాటను ఉపయోగించగలిగాడు. ఆయన *dipsao* అను మాట, ("I thirst") "నేను దప్పిగొనుచున్నాను" అను రెండు ఆంగ్ల పదములలోనికి అనువదింపబడిన ఒక క్రియ పలికాడు (యోహాను 19:28; KJV).

సిలువ మీద నుండి తన ఏ శారీరక అవసరత గూర్చియైనను యేసు మాటలాడినది యిదొక్కసారి మాత్రమే. ఆయన యొక్క విమోచనా కార్యము సమాప్తమగునంత వరకు ఆయన ఇతరుల గూర్చే ఆలోచించుచుండెను.

సిలువ మరణము యొక్క వ్యథాయుతమైన వేదనల వలన కలుగు ఒక భయంకరమైన విషయము రక్తము కోల్పోబడుట, నిర్జలీకరణము జరుగుట, మరియు అగ్నిజ్వాలలవలె భగ్గున మండుచుండు ఆ ప్రదేశములోని సూర్యప్రతాపము మూలమున సహజంగా వీటికి సమేతమై సంభవిల్లు దాహమని అందరికీ తెలిసిన విషయమే. అంతకు మునుపు, సిలువమరణ బాధ మొద్దబారజేయబడునట్లు ఆయన త్రాగుటకు మత్తుపదార్థము మిళితమై యుండిన ద్రాక్షారసద్రావకము, బోళము కలుపబడిన ద్రాక్షారసము, యేసుకు ఇవ్వబడింది కానీ దానిని త్రాగుటకు ఆయన నిరాకరించాడు (మార్కు 15:23). ఆయన సిలువ హింసలను అనుభవించుచుండగా వీలైనంత వరకు నిశితంగా ఆలోచించుటకు అవసరమగు స్పష్టమైన మనస్సు గలవాడై యుండవలెనని ఆశించాడు. ఏదిఏమైనా, ఆయన బాధపడుచుండిన ఆరు గంటల కాలము ముగింపగుచుండినప్పుడు, ఆయన మరొక విధమైన ద్రావకము, ఆయన కనీసము తన చివరి పలుకులు అందరికీ అర్థమయ్యేలా వినబడునంత గట్టిగా పలుకగలుగునట్లు, ఆరిపోయియుండిన ఆయన పెదవులను తడిపి వాచిపోయి యుండిన తన నాలుకకు తేమనిచ్చు దాహము గూర్చి మాటలాడాడు.

మూడు గంటలు ఆ దేశమంతట చీకటి కమ్ముట యేసు సిలువమీద నుండి దిగి రావలెననియు ఒక అద్భుతము చేయవలెననియు అత్యంత ద్వేషభావంతో కేకలు వేసిన జనసమూహం సద్దుమణగునట్లు చేసియుంటుంది. "మధ్యాహ్నము మొదలుకొని మూడు గంటలవరకు ఆ దేశమంతటను చీకటికమ్మెను" అని మత్తయి వ్రాస్తున్నాడు (మత్తయి 27:45). అనగా, మధ్యాహ్నము పన్నెండు గంటలు మొదలుకొని సాయంకాలము మూడు గంటల వరకు, దేవుని హస్తముతో యెరూషలేము మరియు చుట్టుప్రక్కల ప్రదేశములలో చీకటి కప్పబడింది. హ్యూగో మెక్‌కోర్డ్ ఇలా వ్రాసాడు, "చరిత్రలోని అత్యంత దుఃఖకరమైన సంఘటన కొరకు. దేవుడు అద్భుత రీతిగా రవిరశ్మి ద్వారా కలుగు సుఖాన్ని తొలగించి దాని స్థానంలో లోకముపై విలాస వస్త్రములను ఉంచాడు."[1] ఆ సమయంలో సిలువయొద్దనే ఉండినవారు వారిని మధ్యాహ్నమంతా కమ్ముకొనిన అంధకారము చేత ఖచ్చితంగా దిగ్భ్రాంతితో ఆశ్చర్యపడి యుంటారు.

సాయంకాలము మూడు గంటల సమయము సమీపించుచుండిన కొలది, యేసు తన శక్తినంతటిని కూడగట్టుకొని కేకవేసాడు (మత్తయి 27:46, 50; మార్కు 15:34 చూడుము), ఆయన అనుభవించిన పరిస్థితిని చిత్రీకరించిన కీర్తనలో గల మాటలు: "నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి?" అని పలుకుచు కేకవేశాడు (కీర్తనలు 22:1). ఆయన మన పాపముల భారము మోసికొనుచు పయనించుచుండిన నరకసద్ధమైన బలియాగము ఒక ఒంటరిపోరై యుండినది. ఆయన తన భుజములపై ఏ మర్త్యుడైనను ఊహించుగొనజాలని

బరువును మోసికొనుచు నిత్యతీర్పు అగ్ని గుండము ద్వారా వెళ్లుచుండెను. ఆయన దాని నుండి బయటికి వచ్చుచుండగా, అలుముకొని యుండిన అంధకారము తొలగిపోవుచుండగా, తన శరీరక పరిస్థితి గూర్చిన ఒక ప్రకటనతో ఆయన కీర్తనలో వ్రాయబడిన ఉల్లేఖనమును అనుసరించాడు. ఆయన, “నేను దప్పిగొనుచున్నాను” అని పలికాడు.

ఈ ప్రకటన ద్వారా విదితమగుచున్నదేమిటి?

*మొదటిదిగా, దానిలో ఆయన నరావతారమును చూచుచున్నాము.* మానవుడై యుండిన యేసు దప్పిగొనుచున్నాడు, మహిమగల దేవుడు దప్పిగొనడు. పరలోక దేవ దూతలు దప్పిగొనరు. ఏదిఏమైనా, ప్రాణానికి పోషణనిచ్చు నీళ్లు లేకుండా ఎక్కువ సేపుండు మానవులకు తీవ్రమైన దాహం వేస్తుంది. యేసు మానవుడై యుండెనని హృదయానికి హత్తుకునేలా ఎంతో కరుణారసంగా ఈ మాటలు మనకు తెలియజెప్పుచున్నవి. ఆయన నీళ్లు త్రాగి షుమారు పదునెనిమిది గంటలు గడిచిపోయియుంటాయి, గనుక ఆయన శరీరము ఇప్పుడు నీటి కొరకు తృష్ణగొనుచున్నది.

ఆయన మానవులమైన మనలో ఒకడై యుండుటకు ఈ లోకానికి వచ్చాడు. ఆయన సంపూర్ణంగా మానవుడై యుండెను, సంపూర్ణంగా దేవుడై యుండెను ఆయన మన పాపముల నిమిత్తము బల్యర్పణయై యుండుటకు దేవుడు పంపిన పరిపూర్ణుడును, పాపరహితుడునై యుండెను; కానీ ఆయన దైవత్వములోని రెండవ సభ్యుడు కూడా అయియుండెను. లోక పాప భారమును మోయునట్లు ఆయన దేవుడునూ మానవుడునూ అయియుండవలసి యుండినది.

*రెండవదిగా, యేసు బలియాగము గూర్చిన ఒక ప్రత్యక్షీకరణమును చూడగలము.* చరిత్రలోని అతి గొప్ప అగ్నిపరీక్షలో, యేసు తన శారీరక దుస్థితిని చిట్టచివరలో ఉంటాడు. గొప్ప మానసిక ఏకాగ్రత అవసరమై యుండినది. ఆయన తన పరిచర్యను ఆరంభించుచు అరణ్యములో అపవాదిని ఎదుర్కొనినప్పుడేమో, తన శారీరక అకలి గూర్చి అలోచించలేనంత అత్యధికంగా తన ఇహలోక ప్రేషణ నిబద్ధతలో నిమగ్నమైయుండినాడు. ఇప్పుడు సిలువ మీద ఉన్నప్పుడేమో శారీరక ఆ సుఖమునే తన మనస్సులో నుండి అవతలకి నెట్టివేయునంత అత్యధికంగా ఆయన అమలు చేయుచుండిన బలియాగములో నిమగ్నమైపోయాడు. ఆయన పాపముపై ఆధ్యాత్మిక విజయాన్ని సంపూర్తి చేయునంత ఆయన అమలు చేయచుండిన బలియాగములో నిమగ్నమైపోయాడు. ఆయన పాపముపై ఆధ్యాత్మిక విజయాన్ని సంపూర్తి చేయునంత వరకు తన శారీరక వేదనల గూర్చి మాటలాడలేదు. యేసు సిలువమీద అనుభవించుచుండిన అధ్యాత్మిక ఆవేదనల శిఖరము ఆయన తన తండ్రిచేత విడిచిపెట్టబడిన అనుభవమై యుండినది. మొదట ఈ ఆవేదనను భరించుట ముగించిన తరువాత, అత్యంత బాధమయమైన శారీరక శ్రమను, దాహమును సూచించాడు.

*మూడవదిగా, మన పాపముల శాంతి యజ్ఞమును చూడగలము.* “అటుతరువాత, సమస్తమును అప్పటికి సమాప్తమైనదని యేసు ఎరిగి ...” అని యోహాను వ్రాయుచున్నాడు (యోహాను 19:28ఎ). ఈ సమయంలో యేసుకు ఏమి ఎరుకై యుండినది? ఆయన తన విమోచనా కార్యభారమును సంపూర్తి చేయుటకు ఆయన చేయవలసి యుండినదంతా చేయుట పూర్తియైనదని అయనకు ఎరుకై యండినది. ఆయన తన మరణమును గూర్చిన ప్రవచనములను నెరవేర్చాడు; ఆయన మానవాళి పాపముల కొరకు పరిహారమును

సమకూర్చాడు. ఆయనకు అప్పగింపబడిన పని ముగింపబడింది. గనుక ఇప్పుడు దాదాపుగా తన తరువాతి ఊపిరితో, యేసు, "సమాప్తమైనది" అని పలుకగలడు.

*నాల్గవదిగా, అది నిజమని దైవీకముగా నిరూపించబడుట చూడగలము.* లేఖనము నెరవేరునట్లు ఇది చేయబడినదని మనకు తెలియజెప్పబడుచున్నది, "... లేఖనము నెరవేరునట్లు, [యేసు], నేను దప్పిగొనుచున్నాను" అని పలికాడని యోహాను వ్రాయుచున్నాడు (యోహాను 19:28బి). ఆయన బలియాగము సంపూర్తియైన తరువాతనే ఆయన తన శరీరక దాహము గూర్చి ఆలోచించాడు. అప్పుడు పాత నిబంధన లేఖనములలో ముందుగానే చెప్పబడిన విషయాలు యేసు మరణములో నెరవేరునట్లు. యేసు, "నేను దప్పిగొనుచున్నాను" అని పలికాడు.

యేసు తన దాహము గూర్చి పేర్కొన్నప్పుడు, ఆయన కీర్తనలు 69:21 గూర్చి ఆలోచించుచుండవచ్చును: "వారు చేదును నాకు ఆహారముగా పెట్టిరి, నాకు దప్పియైనప్పుడు చిరకను త్రాగనిచ్చిరి." ఆయన తండ్రి చేత విడిచిపెట్టబడిన విషయాన్ని చిత్రీకరించుటకు కీర్తన 22ను ఉల్లేఖించి చెప్పుచుండగా, ఆయన కీర్తనలు 69లో తన తీవ్రమైన దాహము గూర్చి పేర్కొనబడిన మాటలను గుర్తుకు తెచ్చుగొనియుండును. ఆయన కీర్తనలలోని చిత్రీకరనమును నెరవేర్చుచుండెనని యేసు ఎరిగియుండే చెప్పిన వాక్కులై యుండును.

ఏదైన ఒక నిర్దిష్ట ప్రవచనము నెరవేరుటను యోహాను సూచించుచుండకపోవచ్చును, కానీ ముందుగానే చెప్పబడిన విషయములన్నియు సార్వత్రికముగా సంపూర్ణము చేయబడుటను సూచించియుండవచ్చును. ఈ ప్రసక్తి కొన్ని నిర్దిష్ట ప్రవచనములకు సంబంధించినదైనా లేదా ఏదైన ఒక్క దానికే సంబంధించినదైనా, ప్రవచనములన్నియు నెరవేరువరకు యేసు తన మనస్సును తన శారీరక పరిస్థితి వైపు మళ్లించకుండా వేచియుండినాడు. ఆయన అనుభవించుచుండిన అత్యంత తీవ్రమైన శారీరక బాధ మన పాపముతో గుర్తింపబడి లోక పాపభారమును భరించుచుండగా తన తండ్రి నుండి వేరుచేయబడిన భయంకరమైన మానసిక వేదన వలన మర్చిపోబడింది.

ఎవరో ఒకరు, సైనికులలో ఒకడైయుండవచ్చును, చేదు కలిపిన ద్రాక్షారసముతో నిండియుండిన పాత్ర దగ్గరకు పరుగెత్తుకొని వెళ్లి, ఒక స్పంజీని చిరకాలో ముంచి, హిస్సోపు రెల్లుకు తగిలించి, యేసు పెదవుల దగ్గర ఆనించాడని మార్కు 15:36 చెప్పుచున్నది. ఈ మాటల్లో వాడబడిన క్రియా పదము ప్రకారము, ఆ స్పంజీని యేసు పెదవులకు ఆనించినవారెవరైనా దానిలోని నీళ్లు బయటికి వచ్చునట్లు దానిని అనేకసార్లు ఆయన పెదవులకు గట్టిగా నొక్కియుంటాడు.

దాహము కొరకు యేసు వేసిన కేక కీర్తనలు 22:1లోని ఉల్లేఖనము: "ఏలీ, ఏలీ, లామా సబక్తాని?" (మత్తయి 27:46 చూడుము). తరువాత వెంటనే పేర్కొనబడుచున్నది. ఆ సమయంలో సిలువయొద్ద ఉండిన వారిలో కొందరు ఆయన దేవునికి, "ఏలీ"కి చేసిన ప్రార్థన ఏలీయా వచ్చి తనను కాపాడవలసినదని ఆయనను పిలుచుచుండినదై యుండినదని అనుకొన్నారు. చేదు కలిపిన ద్రాక్షారసమునిచ్చినవాడు అక్కడ చేరియుండిన వారితో కూడ, "ఏలీయా వీని దింపవచ్చునేమో చూతము" అని చెప్పినట్లు మార్కు సూచించుచున్నాడు.

ఒక్క గ్రీకు పదముతో, యేసు ఒక ఘోషణ చేశాడు, ఒక ధ్రువీకరణమును పలికాడు, లేదా అదొక మనవియై యుంటుంది. ఆయన సిలువ మీద నుండి పలికిన ఐదవ మాటలో, ఆయన

నరావతారమును, ఒక ప్రత్యక్షీకరణమును, పాపపరిహారమును, మరియు ప్రవచనముల నెరవేర్పును మనము చూడగలము. యేసు తన విజయాన్ని ప్రకటించుటకును తండ్రికి తన ఆత్మను అప్పగించుటకును ఇంకా రెండుసార్లు మాటలాడనై యున్నాడు. ఆ తరువాతనే తన శరీరము మరణించునట్లు ఆయన అనుమతించును.

❖◆❖◆❖

*నీవును నేనును ఈ జీవితంలోనైనను రాబోవు జీవితములోనైనను ఎన్నడూ కేక వేయకుండునట్లు యేసు, "నేను దప్పిగొనుచున్నాను" అని కేక వేశాడు.*

*"అందుకు యేసు, '... నేనిచ్చు నీళ్లు త్రాగువాడెప్పుడును దప్పిగొనడు; నేను వానికిచ్చు నీళ్లు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండును' అని చెప్పెను" (యోహాను 4:13, 14).*

---

సూచన

[1]Hugo McCord, "The Crucifixion of Christ," *Fifty Years of Lectures* (Atwood, Tenn.: By the author, n.d.), 199.